

సౌథాంప్టను నగరమున బాంబులవల్ల వ్యాపించిన మంటలను చల్లార్చుటను చూపు దృశ్యము.

# పాపఫలం

(8-వ పేజీ తరువాయి)

"ఇంకోరు చేసే పన్లకి నన్ను సిగ్గుపడమంటే నావల్ల కాదు. నా సిగ్గంతా నేను చేసేపన్లకే చాలీచాలకుండా ఉంది!" అన్నాడు వాడు. వాడు లెక్కల బిర్యేలెండి.

మొదట మొదట పరిసిపోయింది గాని, కాల క్రమాన పంకజాక్షి అల్లరిపా లయింది. ఒకటి రెండుసార్లు పంకజాక్షిని పట్టుకున్నారు. ఒక సారి దానికి శాస్తికూడా చేశారు, చావగొట్టి మూలగదిలో కూర్చోబెట్టి బయటికి రానివ్వ లేదు.

"అంతే కావాలి!" అన్నాడు కామయ్య.

"నా కళ్లు కారతికర్పూరం పెట్టినట్టు చల్లగా ఉన్నై!" అన్నాను. కామయ్య చూడకుండా కళ్లు తుడుచుకున్నాను.

అటుతర్వాత పంకజాక్షిని పట్ట పగ్గాలు లేకపోయినై. దాని మొగుడికి జరిగిన శిక్షే దానికీ జరిగింది—ఇంకా అంతకన్న కూడా ఎక్కువే జరిగింది, అడదికనక.

"చూశావా పంకజాక్షి పాపఫలం ఎట్లా అనుభవిస్తున్నదో?" అన్నాడు కామయ్య.

"పెద్దవా ళ్లూరికే చెప్పారుట్రా?" అన్నాను.

"అంతే కావాలి దానికి!" అన్నాడు కామయ్య.

"ఆమాట అనకు. నాకు చాలా కష్టం వేస్తుంది!" అన్నాను. కామయ్య నాకేసి ఆశ్చర్యంగా చూశాడు.

"ఇంకా అంతకంటె పదింతలయినా పాపం లేదు!" అన్నాను. కామయ్య తృప్తిపడ్డాడు.

పాపఫలం అనుభవించడం పూర్తి అయిన తరువాత, పంకజాక్షి పవిత్రమైన ఆత్మమాదిరిగా తళతళ లాడసాగింది. అసలే అందగత్తె, ఇప్పుడు తేరి చూడరాని దైపోయింది.

ఈ సంగతి కామయ్యకూడా గమనించాడు కాబోలు. ఒకనాడు నాతో తనంతట తనే అది కాస్తా బయటపెట్టాడు.

"నేను నీ పెధవనీతి విని చెడ్డాను!" అని కామయ్య నిట్టూర్పు విడిచాడు.

పంకజాక్షికి తన హృదయం అర్పించటానికి వాడు చేసేప్రయత్నాలు నేను గ్రహించగలిగాను. నేను గమనించినంతవరకూ అది వాడి వేడికి కరగలేదు.

ఆ సంగతి వాడే నాకు చెప్పాడు.

"పంకజాక్షి పతివ్రతలకన్నా పాడుగా తయారయింది. అయినా నవ్వుకూడా కదిలించి చూడు! ఏం జరిగిందో మాత్రం నాతో చెప్పు!" అన్నాడు కామయ్య.

రెండురోజు లైనతరవాత కామయ్య మళ్లా నాతో ఈ ప్రస్తావన ఎత్తినప్పుడు, "లాభం లేదురా, కామయ్యా? ఇప్పటి పంకజాక్షిని చూసి, ఆకాశంలో అరుంధతికూడా బయటికి రావటంలేదు" అన్నాను.

"మొగుడి దగ్గిరికి పోతుందిట్నా?"

"పోదుట!"

"ఈ మొగుడులేనిపాతివ్రత్యం చూస్తే నాకు మండిపోతుంది!" అన్నాడు కామయ్య. "ఏం చేస్తుందిటా?"

"నేను చెప్పిన బ్రహ్మచర్యమేమో!" అన్నాను.

"నీ మాటంటే దాని కంత గురేం?" అన్నాడు కామయ్య.

తరవాత ఒకనెలకు పంకజాక్షి మాయమయింది. మరి రెండు రోజులకు తెలిసింది, పంకజాక్షి ఎవరితోనో లేచిపోయిం దిద. ఆయన ఎవరో డిప్టీకలెక్టరు ట భార్య పోయిందిట. నడివయస్సువాడుట.

"ఆయనకూ దీనికీ ఎట్లా లంగ రందిందో నేనూహించుకోలేకుండా ఉన్నాను," అన్నాడు కామయ్య.

నేను మాట్లాడలేదు.

"ఇక దానిపాట్లు కుక్కలూ నక్కలూ పడవు," అన్నాడు కామయ్య, తన దివ్య దృష్టితో చూసి.

"ఇది అదివరకుమాట. ఇక కుక్కలూ నక్కలూ పడేపాట్లు అదిపడదు!" అన్నాను.

"నీ కెట్లా తెలుసు?"

"నీ కెట్లా తెలుసూ, అది పడేపాట్లు కుక్కలూ నక్కలూ పడవనీ?"

"ప్రశ్నకు ప్రశ్న వెయ్యకు!"

"నువు కాంగ్రెసువాళ్లల్లే మాట్లాడకు!" అన్నాను.

"కాంగ్"— నా కేసి ఒక్కసారి చూసి, బుద్ధి మార్చుకుని కామయ్య విషయం కూడా మార్చాడు.

"ఆడిప్టీకలెక చేరు ముసలాడై ఉంటాడు."

"కట్టుడుపళ్లుట" అన్నాను.

"క్షోత్రి అయి ఉంటాడు," అన్నాడు కామయ్య.

"నేనది ఒప్పుకోను. రెండూ ఇవ్వటం అన్యాయం. వాడికి ముసలితనమన్నా ఇద్దాం, లేదా కురూపితనమన్నా ఇద్దాం. రెండూనా?" అన్నాను.

"రెండూనూ!" అన్నాడు కామయ్య ఖచ్చితంగా.

"పోనీ వోటుకు పెడదాం తీర్మానాన్ని!" అన్నాను.

"చాలా అనవసరం. ఆడిప్టీ...దాన్ని రోజా చంపుకు తింటాడు. వాడు చావగానే దాని పాట్లు కుక్కలూ నక్కలూ పడవు!" అన్నాడు కామయ్య.

"పడతై!" అన్నాను.

"నీ కంతా వేళాకోళంగా ఉంది," అన్నాడు కామయ్య.

"నా కే వేళా కోళంగా ఉంది," అన్నాడు కామయ్య.

"నీకే వేళాకోళంగా ఉంది. ఆ డిప్టీ... వాడు పదివేల ఇన్సూరెన్సు పాలిసీ పంకజాక్షికి ఎసైను చేశాట్ట!"

"నీ కెట్లా తెలుసూ?"

"చెయ్యలే దని నీ కెట్లా తెలుసూ?" అన్నాను.

"నీతో మాట్లాడటం నాదే బుద్ధి పొరపాటు!" అన్నాడు కామయ్య.

"ఉండుండు! ఈఒక్క ముక్కా విని, నాతో మాట్లాడటం మానెయ్యి. పంకజాక్షి నాకు ఉత్తరం రాసింది. రేపాదివారంనాడు నిన్నూ బయలుదేరి రమ్మన్నది. వాళ్లింట్లో రెండురోజు లుండి పొమ్మన్నది."

"నీకు రాసిందా?"

"ఇదుగో ఉత్తరం"

"నా కెందుకు రాయలేదో?" అన్నాడు కామయ్య.

"రేపు వెళ్లి స్వయంగా కనుక్కుందాం!" అన్నాను.

రాను రా నంటూనే కామయ్య నాతో బయలుదేరాడు పంకజాక్షినీ డిప్టీకలెక్టరునూ చూడటానికి.

పంకజాక్షి ఇల్లు వైభవంగా ఉంది. పదిమంది నౌకర్లూ, పెద్ద మేడా, కుర్చీలూ, ఇంటోనే క్రోటన్లూ, వాకిళ్లకూ కిటికీలకూ అందమైన పరదాలూ అదీనూ. డిప్టీకలెక్టరుగారి డబ్బంతా ఇదే వాడటం. ఆయన ముప్పై రెండేళ్లవాడు, అంత అందమైనవాణ్ణి నేను చూడలేదు. అతనూ పంకజాక్షీ పక్క పక్కనే నిలబడితే రాజా రాణీ అల్లే ఉన్నారు. అతను పంకజాక్షిని పువ్వుల్లో పెట్టి పూజిస్తున్నాడని రుజువయింది. వాళ్లిద్దరూ క్షణానికోసారి కీచులాడుకోవటం మాస్తే కామయ్యకు మెచ్చబెయ్యలేదు.

మేం వెళ్లేటప్పటికి డిప్టీకలెక్టరుగారు ఒక నిక్కరూ బనీనూ వేసుకుని, లోడీలు తిప్పుతున్నాడు. అతని కండరాలు సముద్రపు అలలల్లే తిరుగుతుంటే కామయ్యకళ్లు తిరిగినై.

అతను పంకజాక్షితో మాట్లాడినట్టు మాతో మాట్లాడలేదు. ఎట్లాగైనా మాదగ్గిర కొం హోదా కనబరిచాడు. పంకజాక్షిమాత్రం మాతో మామూలుగానే మాట్లాడింది.

మే మక్కడఉన్న రెండురోజులూ చాలా హాయిగా గడిచినై. మేం వచ్చేనేటప్పుడు డిప్టీకలెక్టరుగారు మా ఇద్దరిచేతులూ మథించి, నాతో "మీ ఉపకారం ఎన్నటికీ మరవను. మీరు అప్పుడప్పుడూ వస్తూఉండండి!" అని లాంఛనంగా అన్నాడు.

బయటికి రాగానే కామయ్య, "నువ్వాయనకు చేసిన ఉపకార మేమిటో కాస్త చెబుతావా?" అన్నాడు.

"పంకజాక్షి ఆయనతో లేచిపోవటానికీ నాకూ ఏమీ సంబంధం లేదు!" అన్నాను.

"ఆ సంగతి తెలుస్తూనే ఉంది. ఆవిషయం నీతో దీర్ఘంగా మాట్లాడాలి పద!" అన్నాడు కామయ్య.

"నువ్వు పో, నేను నీవెంట రాను. నేను తరవాత బండికి వస్తాను!" అన్నాను.

**సుధా చంద్రిక** సీసా 1-కి రు. 2/-
సర్వశెగలకు 24 గంటలలో గుణము. 4 రోజులలో వ్యాధి నిర్మూలము. జగమెరిగిన ఔషధ చక్రవర్తి. పత్యం లేదు.
క్షీరసముద్రం ఫార్మసీ, రాజమండ్రి

